క్లుప్తంగా

ఆదరించండి..తోడుంటాం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి రూరల్: పేరూరు పంచాయతీలో చెవిరెడ్డి లక్ష్మి పాదయాత్ర సోమవారం కూడా కొనసాగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ గడప గడపకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. తమ బిడ్డను ఆశీర్వదించాలని కోరారు. తమ కుటుంబం ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తోందని తెలిపారు.

వారపు సంతలో భోజనం



భోజనాలు వడ్డిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

పాకాల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వారపు సంతలో రైతులు, వ్యాపారులకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం భోజనాలు పెట్టారు. రైతులు, సన్న, చిన్నకారు రైతులు, వ్యాపారులు భోజనాలకు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో భోజనాలను సరఫరా చేస్తున్నారని తెలిపారు. పాకాలతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జరిగే వారపు సంతల్లో భోజనాలు పెడుతున్నట్లు వివరించారు.

నేడు మెగా వైద్య శిబిరం

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో జూలై 24 నుంచి ఆగస్టు 28వ తేదీ వరకు తిరుపతి రూరల్ మండలంలోని ప్రతి గ్రామంలో రక్త పరీక్షల వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. నిపుణులైన వైద్య బృందంతో గుండె సంబంధిత వ్యాధులతో పాటు 43 రకాల రక్త పరీక్షలను ఉచితంగా చేశారని పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా పరీక్షలు చేసుకోని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



నగదు అందజేస్తున్న దాత రవిచంద్రారెడ్డి

చంద్రగిరి: గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునఃనిర్మాణానికి దాతలు తమ వంతు విరాళాలను అందజేస్తున్నారు. సోమవారం చంద్రగిరి పాతపేటకు చెందిన యారాశి రవి చంద్రారెడ్డి తన తండ్రి యారాశి చిన్నప్పరెడ్డి జ్ఞాపకార్థం ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళాన్ని ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్‌రెడ్డికి అందజేశారు. దాతలకు దర్శన ఏర్పాట్లు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈఓ పుట్టా రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో నటి నిరోష



తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని సినీ నటి నిరోష దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

సిటీ చాంబర్ సేవలు అభినందనీయం

తిరుపతి కల్చరల్: తిరుపతి సిటీ చాంబర్ సేవా కార్యక్రమాల బ్రోచర్స్‌ను స్విమ్స్ డైరెక్టర్ రవికుమార్ సోమవారం ఆవిష్కరించారు. చాంబర్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. అయూబ్‌ఖాన్, కరుణానిధి, స్టాలిన్, నందిని, దీపిక పాల్గొన్నారు.

ఖాదీకాలనీ మెయిన్ రోడ్డుకు మోక్షం

- రోడ్డు విస్తరణకు చర్యలు
- స్వచ్ఛందంగా ముందుకొచ్చిన స్థానికులు



రోడ్డు విస్తరణ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ శేఖర్ రెడ్డి

తిరుపతి తుడా: నగరంలోని ఖాదీ కాలనీ మెయిన్ రోడ్డు విస్తరణ పనులకు అధికారుల చర్యలు తీసుకున్నారు. అన్నారావు కూడలి–తిరుమల బైపాస్ రోడ్డును కలిపే ఖాదీ కాలనీ మెయిన్ రోడ్డు నగరంలో ప్రధాన రహదారిగా ఉంది. ఈ రోడ్డు ఒకచోట 40 అడుగులు, రోడ్డు మధ్యలోకి వెళ్లేసరికి 30 అడుగులకే పరిమితమైంది. గత ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డును 60 అడుగులకు ప్రతిపాదించారు. ఆ ప్రకారం ఇప్పుడు రోడ్డు విస్తరణ చేయడం అసాధ్యంగా మారుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు 30 అడుగుల నుంచి 40 అడుగుల వరకు విస్తరిస్తే సరిపోతుందని ప్రతిపాదించారు. రోడ్డును 40 అడుగులకు విస్తరించడంపై డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి స్థానికులతో పలుమార్లు చర్చలు జరిపారు. 40 అడుగుల విస్తరణకు స్థానికులు ముందుకురావడంతో సోమవారం రోడ్డు విస్తరణ పనులను ప్రారంభమయ్యాయి.

దశాబ్దాల సమస్య

ఈ రోడ్డు తరచూ ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుంటుంది. స్థానికులకు సైతం వాహనాల పార్కింగ్ సమస్యగా మారింది. ఉదయం 8–10 గంటలు, సాయంత్రం 4–6 గంటల మధ్య ట్రాఫిక్ తీవ్రంగా ఉంటోంది. దీంతో రోడ్డు విస్తరణకు స్థానికులు, వాహనదారులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి చొరవతో ఎట్టకేలకు రోడ్డు విస్తరణకు మోక్షం లభించింది.

స్వచ్ఛందంగా తొలగింపు

ఓ పక్క మున్సిపల్ కార్పొరేషన్ జేసీబీతో రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. మరోపక్క స్థానికులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఎవరి ఇళ్ల పరిధిలో వారు ప్రహరీ గోడలు, ఇళ్ల ముందున్న రేకులు, గేట్లను తొలగించుకుంటున్నారు.

వర్సిటీ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

తిరుపతి సిటీ: ఎస్వీయూ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని వీసీ రాజారెడ్డి అన్నారు. సోమవారం ఎస్వీయూ ఆడిటోరియంలో హాస్టల్ ఫౌండేషన్ డే నిర్వహించారు. విద్యార్థులను తమ పిల్లలుగా భావించి సేవ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. హాస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బ్రహ్మానందరెడ్డి, మునిక్రిష్ణ, గురువారెడ్డి, మురళీరెడ్డి పాల్గొన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉదయనిధి వ్యాఖ్యలు



అఖిల భారత హిందూ మహాసభ నేతలు

తిరుపతి కల్చరల్: హిందూ సనాతన ధర్మాన్ని దేశం నుంచి శాశ్వతంగా నిర్మూలించాలంటూ తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ మత విద్వేషాలు రెచ్చగొట్టే తీరులో వ్యాఖ్యానించడం విడ్డూరమని అఖిల భారత హిందూ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున గౌడ్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ దేశంలో హిందూ సనాతన ధర్మంపై విషయం కక్కే ఇలాంటి వారికి దేశంలో కనీసం జీవించే హక్కు లేదన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టే ఇలంటి వారికి ప్రజలే గుణపాఠం చెప్పాలని కోరారు.

అర్హతే ప్రామాణికం.. జనం చెంతకే సంక్షేమం



దివ్యాంగుడు దస్తగిరికి పథకాల లబ్ధిని వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం మాత్రమేనని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అనుప్పల్లి పంచాయతీ బొప్పరాజుపల్లిలో గడపగడపకు మీ హర్షిత్ కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ''జగనన్నే మా దేవుడు, ఆయన వల్లే నాకు రూ.3 వేల దివ్యాంగ పింఛన్, నా భార్యకు వృద్ధాప్య పింఛన్ వస్తోందని'' బొప్పరాజుపల్లికి చెందిన దివ్యాంగుడు దస్తగిరి తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఢిల్లీ రాణి, సర్పంచ్‌లు గోవర్ధన్, గణపతిరెడ్డి పాల్గొన్నారు.

తిరుచానూరు ఉప సర్పంచ్ సుప్రియ



తిరుచానూరు ఉప సర్పంచ్‌గా డిక్లరేషన్ ఫారం తీసుకుంటున్న యాగన్నగారి సుప్రియ

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు పంచాయతీ ఉప సర్పంచ్‌గా యాగన్నగారి సుప్రియ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఉన్న ఉప సర్పంచ్ జమున అనారోగ్యంతో మృతి చెందడంతో 8వ వార్డుకు ఎన్నికల అనివార్యమైంది. ఈ క్రమంలో ఆమె కుమార్తె సుప్రియ ఆ స్థానానికి నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ ఉప సర్పంచ్‌గా ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్‌గా బాధ్యతలను స్వీకరించారు. తను గెలుపు కోసం కృషి చేసిన తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి, శ్రీపరాశరేశ్వర ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డితో పాటు పంచాయతీ పాలకమండలి సభ్యులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు.

కృష్ణజన్మాష్టమి పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో ఇస్కాన్ మందిరంలో నిర్వహించనున్న శ్రీకృష్ణజన్మాష్టమి పోస్టర్లను టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పద్మావతిపురంలోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈనెల 7వ తేదీ ఇస్కాన్‌లో జరిగే వేడుకలకు హాజరుకావాలని కోరుతూ ఇస్కాన్ ప్రతినిధులు భూమనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఇస్కాన్ మందిరం అధ్యక్షుడు రేవతి రమణదాస్, రూపేష్‌ప్రభు, లీలా పారాయణదాస్ ఉన్నారు.

స్పందన అర్జీలను పరిష్కరించాల్సిందే



ప్రజల సమస్యలు వింటున్న మేయర్, కమిషనర్

తిరుపతి తుడా: స్పందనలో వచ్చే ప్రతి అర్జీకి పరిష్కార మార్గాన్ని చూపించాల్సిందేనని నగర మేయర్ శిరీష స్పష్టం చేశారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు 13, డయల్ యువర్ కమిషనర్‌కు 14 ఫిర్యాదులు అందాయి. వాటిని విచారించి త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు.

గంగమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి మంగళం: మంగళం సప్తగిరినగర్ పంచాయతీలోని వెంకటేశ్వరకాలనీలో తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గంగమ్మ ఆలయ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణానికి చొరవ చూపిన మోహిత్‌రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పక్కనే ఉన్న శక్తి అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో సప్తగిరినగర్ ఉపసర్పంచ్‌లు అశోక్‌రెడ్డి, మల్లెమొగ్గల ఉమాపతి, పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, మహ్మద్‌కాసీమ్ బాషా, చిలమంద హరికృష్ణ, బైరెడ్డి రమేష్, మురగ, సతీష్, మురళి, కవిత పాల్గొన్నారు.

వేడుకగా రామాలయ కుంభాభిషేకం

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలం నలపరెడ్డిగారిపల్లెలో సీతారామాలయ కుంభాభిషేకం సోమవారం ఘనంగా జరిగింది. తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సొంత నిధులు రూ.1.50 లక్షలతో తయారు చేయించిన సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయ పంచలోహ విగ్రహాలను ప్రతిష్టించారు. హోమాది పూజల్లో మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, జెడ్పీటీసీ స్వరూప, కొండారెడ్డి, గురుశంకర్ పాల్గొన్నారు.

సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ట

చంద్రగిరి: స్థానిక బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆలయ నిర్మాణ దాతలు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఉషారాణి దంపతుల చేతుల మీదుగా శ్రీ జ్ఞాన సరస్వతీ దేవీ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం వేడుకగా జరిగింది. తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహ ఏర్పాటుకు సంకల్పించిన దాతలను అభినందించారు. హెచ్ఎం విజయ, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



చంద్రగిరి: మహాపూర్ణాహుతి పూజలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉషారాణి దంపతులు

ఆస్తి వివాదంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ



గాయపడిన గంగాధరం

రామచంద్రాపురం: మండలంలోని నెత్తకుప్పం పంచాయతీ పాలమాకులపల్లిలో వరుసకు అన్నదమ్ములైన ఇద్దరి మధ్య ఆస్తి వివాదం చోటు చేసుకోవడంతో ఒకరికి గాయాలయ్యాయి. ఎస్ఐ గిరిబాబు వివరాల మేరకు.. పాలమాకులపల్లికి చెందిన రఘు, గంగాధరం చిన్నాన్న పెదనాన్న పిల్లలు. వీరికి కొంతకాలంగా ఆస్తి తగాదాలు ఉన్నాయి. సోమవారం రఘు గంగాధరంపై కత్తితో దాడి చేయగా తలకు గాయాలయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంజినీరింగ్ విద్యపై అవగాహన సదస్సు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కళాశాల చైర్మన్ రామిరెడ్డి

తిరుపతి సిటీ: స్థానిక కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ''ఇంజినీరింగ్ విద్య అవశ్యకత, విశిష్టత'' అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ఆలోచనలకు పదునుపెట్టి నూతన అంశాలపై దృష్టి సారించాలన్నారు. డైరెక్టర్ అరవింద్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ జయచంద్ర, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.